# 5

# సంస్కరణోద్యమ కాలమునందు ఆరాధనలో వాద్యము

సంస్కరణోద్యమములో పాలుపొందిన వారెవరైతే వున్నారో వారు, పదహారవ శతాబ్దపు సంఘమును లేఖనములతో అంగీకారము కలిగి తీసుకొని వచ్చుటకు ప్రయత్నించువారు, ఆరాధనలో వాద్య సంగీతమును ఉపయోగించుటను గూర్చిన ప్రశ్నను ఎదుర్కొనిరి. ఇది రోమన్ కథోలిక్ యొక్క ఆచారముగా రూపొందెను. సంఘము ఆరాధనలోనికి ప్రతి రూపములను, ధూపద్రవ్యములను, క్రొవ్వొత్తులను, అస్థికలను, మరియు అనేకమైన వాటిని ప్రవేశపెట్టెను. మొదటి ఆంగ్లేయ సంస్కర్తయైన జాన్ విక్లిఫ్ (c. 1328–84), ఎటువంటి సహకారము లేని పాడుటను[1] సంఘముగా కూడి పాడుటను సమర్థించిన, బొహియాయకు చెందిన జాన్‌హస్ (1369–1415; కూడ సమర్థించెను.[2]

మార్టిన్ లూథర్ (1483–1546), జర్మనుకు చెందిన సన్యాసి సంస్కరణోద్యమములో అత్యంత ఖ్యాతి గడించిన సభ్యుడు, ప్రతిమలు మరియు వాద్యములు రెంటిని ఉపయోగించుటను విభేదించెను. ఆయన యొక్క అభిప్రాయములో, ఇవి స్వేచ్ఛారాధనకు సంబంధించిన సంగతులైయున్నవి. గెర్నాల్డ్ కార్లస్టడ్ (Gerhard Carlstadt; c. 1480–1541), ఈయన కూడ జర్మను దేశానికి చెందిన వ్యక్తి, వాటిని వ్యతిరేకించెను. వాద్యములు ఉపయోగించువాడు వాద్య కార్యక్రమములను హాజరగుటయన్నట్టయితే, ఆరాధనకు రానక్కరలేదు. కార్లస్టడ్, సంఘమంతటిచే వాద్య సహకారము లేని పాటలు పాడుటను వాదించెను.

హుల్‌డ్రిచ్ జిన్‌గ్లీ (1484–1531), స్విట్జర్లాండ్, యూరిచ్‌నందు, ముఖ్యమైన నిర్ణయమును తీసుకొనెను. ఈయన వాద్యగాడైనప్పటికి, కేవలము క్రీస్తు క్రొత్త నిబంధనలోఏమైతే ఆజ్ఞాపించెనో అవి మాత్రమే సంఘము యొక్క ఆరాధనలో భాగము కావలెనని నొక్కి చెప్పెను. క్రీస్తు ఆజ్ఞలకు ఏదైతే చేర్చబడుతుందో అది తప్పైయున్నది, అని పునరుద్ఘాటించెను. అట్టి బోధకు స్పందనగా కొన్ని ఆరాధనా కార్యక్రమములలో ఆర్గానును (ఆర్మోనియం పెట్టె వంటిది) ఉపయోగించుటను తీసివేసిరి. అయితే, ఎఫెసీయులకు 5:19 మరియు కొలొస్సయులకు 3:16 హృదయ అంతరంగముతో పాడుటను గూర్చి మాట్లాడుచున్నది మరియు స్వరముతో పాడుటను గూర్చి కాదు గనుక, ఈయన జూరిచ్‌నందలి సంఘములో గాత్రముతో పాడుటను కూడ తీసివేసెను. ఈయన వాద్య పరికరములను ఇంటివద్ద సంతోషము కొరకై ఉపయోగించెను. హెన్‌రిచ్ బులింగ్‌గర్ (1504–75), జూరిచ్‌నందు జింగ్లి యొక్క వారసుడు, కూడ సంఘములో వాద్యములను ఉపయోగించుటను వ్యతిరేకించెను.

జాన్‌కాల్విన్ (John Calvin, 1509–64), ఫ్రాన్స్ మరియు స్విట్జర్లాండ్ నందు సంస్కరణోద్యమ ప్రక్రియను నడిపించెను, అతడు ఈలాగు పేర్కొనెను, “మన వరకు సరిపడునట్టుగా అనిపించిన ఏ పరికరమును మనము చేర్చుకోరాదు, గాని ఆజ్ఞాపించు

అధికారముగలవాటి వైపునకు చూడుము."[3] క్రొత్త నిబంధనలో వాద్య పరికరములను ఉపయోగించుట కొరకైన ఎటువంటి ఆజ్ఞ లేదా ఉదాహరణ లేదు గనుక, వాటిని మనము సంఘములోనికి తీసుకొని వచ్చు అధికారమును కలిగియుండలేము. వ్యక్తిగతమైన కార్యక్రమములను వాద్యములను ఉపయోగించుటకు కాల్విన్ వ్యతిరేకించలేదు, కానీ క్రైస్తవ సంఘములయందు ఉపయోగించుటను వ్యతిరేకించెను. థియోడర్ బేజా (1519–1605), జెనీవాలో కాల్విన్ యొక్క వారసుడు, కూడ ఆరాధనలో వాద్యములు ఉపయోగించుటను తిరస్కరించెను.

ఇప్పుడు ఏమనియైతే పిలువబడుతున్నదో అదైన రాడికల్ రిఫార్మేషన్ నందు యెన్నోసైమనులు (c. 1496–1561), నెదర్లాండు నందు, లేఖనములయందు పేర్కొనబడని దేనినైనను వ్యతిరేకించెను. జాన్‌క్నాక్సు (John Knox, c. 1514–72) స్కాట్‌ల్యాండు (Scotland) నందు అదే విధమైన ఆలోచనలను ప్రచురపరచిరి. స్కాట్‌ల్యాండు నందలి సంస్కరింపబడిన సంఘములు వాద్యములను వ్యతిరేకించుటలో తీవ్రతగలవారైరి. ఇంగ్లీషు చర్చి చివరకు వాద్యములను అలవరచు కొనినప్పటికిని, తొలి ఆంగ్లేయ సంస్కరణవాదులు వాద్యములను తిరస్కరించిరి. తొలి ప్యూరిటనులు (early Puritans) క్రొత్త నిబంధనలో కనుగొన్న ఆజ్ఞలు మరియు ఉదాహరణల ప్రకారము తమ ఆచరణలను మార్చుకొనిన వీరు వాద్యములను తిరస్కరించిరి.[4]

అమెరికను ప్యూరిటనులు, బోష్టను ప్యూరిటనులతో కలిసి కూడ, ఈ ఆలోచనను కలిగియుండిరి. కాటన్ మాతర్ (1663–1728) ఈలాగు చెప్పెను, "దేవునిని ఆరాధించుటకు వాద్య సంగీతము కొరకై క్రొత్త నిబంధనలో ఒక్క పదమైనను లేదు."[5]

ప్రసిద్ధిచెందిన మెథడిస్టు వ్యాఖ్యాన కర్తయైన మ్యాత్యుహెన్రీ (1661–1714), యొక్క రచనలయందు, ఇతరత్ర వ్యతిరేకత చూడవలెను. ఈయన వాద్యము లేదా నాట్యము నందు దేనిని అంగీకరించలేదు. ఆయన ఈ రెండును కలిసి వెళ్ళుటను చూచెను. ఐజక్‌వాట్స్ (1674–1748), ప్రసిద్ధిగాంచిన మొదటి ఇంగ్లీషు పాటల రచయిత, పాత నిబంధనలోను మరియు ప్రకటన గ్రంథములోను వున్న దానిని ఆధారము చేసుకొని వాద్య సంగీతమును ఉపయోగించుటను వాదించుటను తిరస్కరించెను. చార్లెస్ స్పర్జన్ (1834–92), ప్రసిద్ధి చెందిన బాప్టిస్ట్ సువార్తికుడు, 1880 కాలమునందు వాద్య పరికరములను ఉపయోగించుటను తిరస్కరించెను. కీర్తనలు 42:4 యొక్క చర్చ యొక్క మధ్యలో, ఆయన ఈలాగు వ్యాఖ్యానించెను. "మనము వాద్య పరికరములచే ప్రార్థించినట్లే కీర్తించవచ్చును."[6]

---

సూచనలు

[1]Gotthard Lechler, *John Wycliffe and His English Precursors,* trans. Peter Lorimer (London: Religious Tract Society, 1884), 298. [2]Gustave Reese, *Music in the Renaissance* (New York: W. W. Norton & Co., 1959), 732-33. [3]John Calvin, *The Necessity of Reforming the Church* (Edinburgh: Calvin Translation Society, 1844; reprint, Dallas: Protestant Press, 1999), 16. [4]Henry Wilder Foote, *Three Centuries of American Hymnody* (Cambridge, Mass.: Harvard University Press, 1940; reprint, Hamden, Conn.: Archon Books, 1968), 76-79. [5]Cotton Mather, *The Great Works of Christ in America* (London: N.p., 1702; reprint, Edinburgh: Banner of Truth Trust, 1979), 2:266. [6]Charles H. Spurgeon, *The Treasury of David* (Grand Rapids, Mich.: Zondervan, 1957), 1:272.